క్లుప్తంగా

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

కాళ్ల: మండలంలోని కోపల్లె గ్రామంలో భ్రమరాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోకరాజు రామరాజు, ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేసిందని, దాతలు భక్తులు గ్రామ పెద్దల సహకారంతో ఆలయ పునర్నిర్మాణానికి కమిటీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వేగేశ్న వెంకట రామరాజు దంపతులచే ఆలయ నిర్మాణానికి వేద పండితుల వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ధార్మిక పరిషత్ సభ్యులు మంతెన రామ్‌కుమార్ రాజు, ఉపసర్పంచ్ బూడి పరాలు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర లోగో ఆవిష్కరణ

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం క్రీడాకారులకు సువర్ణావకాశమని ఎంపీపీ శ్రీహరినారాయణరాజు, జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి జీవీకే మల్లికార్జునరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ లోగోను వారు ప్రారంభించి మాట్లాడారు. ఆసక్తి ఉన్నవారంతా ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకుని క్రీడల్లో పాల్గొనాలని కోరారు.నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో విజేతలకు పెద్ద ఎత్తున బహుమతులు రాష్ట్ర ప్రభుత్వం అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.కొండలరావు, భాస్కరరావు,కార్యదర్శి కే పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూడిక తీత పనులు

పాలకోడేరు: మోగల్లు జగనన్న కాలనీకి ఆనుకుని ఉన్న గుడిమెళ్లకోడు డ్రెయినేజీ పూడిక తీతపనులు తుఫాన్ స్పెషల్ గ్రాండ్‌తో ప్రారంభించినట్టు తహసీల్దార్ తెలిపారు. ఈ పనులను డ్రెయినేజీ ఏఈ దుర్గాప్రసాద్, పీడీ హౌసింగ్ ఆనంద్ కుమార్, ఉండి డీఈ హౌసింగ్ శివరామరాజు, ఏఈ హౌస్ సింగ్ నరసింహారావు, ఎంపీడీఓ కె.నాగేంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి కనుమూరి వెంకటరాజు, వీఆర్ఓ పంపన సురేష్ తదితరులు పర్యవేక్షించారు.

జూదరుల అరెస్ట్

ఉండి: మండలంలోని చినపుల్లేరు శివారు తల్లమ్మచెరువులో పేకాడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు ఏఎస్సై ఎ.సత్యనారాయణ బుధవారం తెలిపారు. వారి నుంచి రూ.8600 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

ముంపులోనే ఉండి బస్టాండ్

ఉండి: భారీ వర్షాల వల్ల బస్టాండ్ ముంపులోనే ఉండడంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో బుధవారం వర్షం తగ్గుముఖం పట్టినా ప్రయాణికులు రోడ్లపైనే పడిగాపులు పడ్డారు. బస్టాండ్‌లో ఆక్రమణలను తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, బస్సుల రాకపోకలను పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

వీరవాసరం: భీమవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ ఆదేశాల మేరకు తోకలపూడిలో పల్లపు ప్రాంతాల్లోని వర్షం నీరు కిందికి ప్రవహించేలా జేసీబీతో డ్రెయినేజీలను తవ్వించారు. తోకలపూడి, వడ్డిగూడెం, రాయకుదురు గ్రామాల్లో రోడ్ల వెంబడి, వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ చల్లించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వీరవల్లి శ్రీనివాస్, గెడ్డం భారతి, సైదు శ్రీనివాస్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

భీమవరం: భీమవరం నియోజకవర్గం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులతో క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ శాఖ చేపట్టిన పనులు ఏ మేరకు పూర్తి చేశారని అర్అండ్‌బీ ఈఈ ఎస్ లోకేశ్వర రావును అడిగి తెలుసుకున్నారు. భీమవరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న అమృత ప్రాజెక్టు రిజర్వాయర్లకు సంబంధించి పంపింగ్‌పై పబ్లిక్ హెల్త్ డీఈ విజయ్‌తో మాట్లాడారు. యనమదుర్రు డ్రెయిన్‌కు భారీవర్షాల నేపథ్యంలో ఎర్రకాలువ నీరు వస్తున్న నేపథ్యంలో పట్టణానికి ఎటువంటి ముంపు ఇబ్బందులు లేకుండా డ్రెయిన్‌లోని అవుట్‌లెట్, ఇన్‌లెట్‌లు ఏవిధంగా ఉన్నాయని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ అండ్‌బీ డీఈ రామరాజు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, టౌన్ ప్లానింగ్ ఏసీపీ గౌరు పాల్గొన్నారు.

బ్యాంకులో ఉద్యోగి అదృశ్యంపై ఫిర్యాదు

భీమవరం: ఇంటి నుంచి వెళ్లిన తన కుమారుడు కన్పించడంలేదంటూ తండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు భీమవరం టుటౌన్ ఏఎస్సై మోహనరావు బుధవారం చెప్పారు. వివరాల్లోకి వెళితే భీమవరం రూరల్ మండలం రాయలం గ్రామానికి చెందిన బావిశెట్టి మురళి బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల 4న తన మోటారు సైకిల్‌పై విధులకు వెళ్లి తిరిగిరాకపోవడం మురళి తండ్రి కామేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ముంపు నీటి పారుదలకు చర్యలు

ఉండి: వర్షాలకు ముంపుబారిన పడిన వరి పొలాల్లో నీటిని బయటకు పారించేందుకు చర్యలు చేపట్టినట్టు ఆర్డీఓ కె.శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం ఉండి అక్విడెక్టు వద్ద బొండాడ డ్రెయిన్‌లో నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న తూడు, ఎన్నార్పీ అగ్రహారంలో కిక్కిసకోడు తొలగింపు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ముంపు వరి చేల్లో నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. పొక్లెయినర్‌కు అద్దె, ఆయిల్ ఇంజిన్లకు డీజిల్, పెట్రోల్ కోసం నిధులు ఇవ్వనున్నట్టు చెప్పారు. ఉండి మండలంలో ఇప్పటి వరకు 600 ఎకరాలు ముంపునకు గురికాగా, 1400 ఎకరాల్లో వరిచేను నెలకొరిగిందని తెలిపారు. పంట, మురుగు బోదెలను ఎన్ఆర్ఈజీఎస్ కూలీలను వినియోగించి బాగుచేయించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.శ్రీనివాస్, ఏడీఏ కేఎస్ఎస్ శ్రీనివాస్, ఏఓ బి.సద్య, ఇరిగేషన్ డీఈ పీవీఎస్ఎస్ఎల్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు వైఎస్సార్ సీపీ భరోసా

ఉండి మండలం వాండ్రం ఎస్సీ ఏరియాలో బోదె ఉప్పొంగి ఇళ్లు నీట మునిగాయి. బాధితులను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆదేశాలతో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ పీవీ ఆర్‌కే ఆంజనేయరాజు పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. పార్టీ సీనియర్ నేత, చెరుకువాడ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు (శివయ్య) ఆధ్వర్యంలో గ్రామంలోని ముంపు చేలను అధికారులు, నాయకులు పరిశీలించారు. మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు దాసరి వెంకటకృష్ణ వాండ్రంలో ముంపు వరిచేలను పరిశీలించారు. వీఆర్వో ఎస్ చిన్నారావు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

పరిహారం రూ.30 వేలు ఇవ్వాలి

తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతుకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జేఎన్‌వీ గోపాలన్ కోరారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడుకు వినతిపత్రం అందజేశారు.

ముంపు తగ్గాక నష్టం అంచనా

ఆకివీడు: ముంపు నీరు తొలగిన తరువాత నష్టాన్ని లెక్కిస్తారని ఆర్డీఓ శ్రీనివాసులు రాజు తెలిపారు ఆకివీడు మండలం అయిభీమవరం, చెరుకుమిల్లి, కుప్పనపూడి తదితర గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. నీట మునిగిన వరి చేలను, రాసుల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. నష్టం అంచనాల్ని పారదర్శకంగా గుర్తిస్తారని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. చేలల్లో నిలబడిన వర్షపు నీటిని బయటకు తోడేందుకు డీజిల్ ఖర్చుల్ని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.

ప్రభుత్వం ఆదుకుంటుంది

తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య అన్నారు. మాదివాడ ఆయకట్టులోని ముంపుకు గురైన పంట పొలాల్ని వ్యవసాయ సలహా కమిటీ ప్రతినిధులు, కేవీకే శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయాధికారులు బుధవారం పరిశీలించారు. చేలల్లో నీరు బయటకు తోడేందుకు ప్రభుత్వం డీజిల్ ఖర్చులు అందజేస్తాదని చెప్పారు. కేవీకే శాస్త్రవేత్త మల్లికార్జునరావు మాట్లాడుతూ నేలకొరిగిన వరి కంకులపైనా, తడిసన ధాన్యంపైనా ఉప్పుకలిపిన ద్రావణాన్ని చల్లాలన్నారు. గింజ మొలకెత్తకుండా ప్రొపీ కొనజోల్ లేదా హెక్జాకొనిజోల్‌ను 2 ఎంఎల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీఎ కన్వీనర్ పుప్పాల పండు, మండల బూత్‌కన్వీనర్ అంబటి రమేష్, ఎస్కే హుస్సేన్, ఏడీఏ కేఎస్ఎస్ శ్రీనివాసరావు, ఏఓ ప్రియాంక, డ్రెయినేజీ ఏఈ రాము, కేవీకే కీటక శాస్త్ర విభాగం శాస్త్రవేత్త ఎ.రాజేష్, సేద్య విభాగం శాస్త్రవేత్త వినయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పంట నీటిపాలు

కాళ్ల: మిచాంగ్ తుపాను ప్రభావంతో రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి కాళ్ల మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నేలకొరిగింది. వర్షం బుధవారం ఉదయం కొంచెం తెరిపివ్వడంతో రైతులు పంటను కాపాడుకునేందుకు పొలాల బాట పట్టారు. నష్టపోయిన తమను వెంటనే ఆదుకోవాలని వారు కోరుతున్నారు. తహసీల్దార్ కృష్ణారావు, వ్యవసాయాధికారి జయ వాసు, మండల అధికారులు పలు గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలించారు. కాళ్లలో కాంగ్రెస్ పార్టీ ఉండి ఇన్‌చార్జి వేగేశ్న గోపాలకృష్ణంరాజు, పార్టీ శ్రేణులతో కలిసి నీట మునిగిన వరి పొలాలను పరిశీలించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు.

రైతులు అధైర్యపడొద్దు

పాలకోడేరు: రైతులు అధైర్య పడొద్దని, ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొంటుందని ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు అన్నారు. బుధవారం ఆయన కుముదవల్లి, పాలకోడేరు తదితర గ్రామాల్లోని ముంపు వరి చేలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. టోర్నడోల వల్ల పాలకోడేరు మండలంలో ఎక్కువగా శృంగవృక్షం, పెన్నాడ, గొరగనమూడి, కుముదువల్లి తదితర గ్రామాల్లో వరి చేలు నేలకొరిగాయని ఏఓ వి.నారాయణరావు ఎంపీపీకి వివరించారు. 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే వరి కంకులు మొలకలు రావని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణంరాజు, ఇరిగేషన్ డీఈ ఎ.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ షేక్ హుస్సేన్, ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.నాగేంద్రకుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం నాగభూషణ నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సీహెచ్ తనూజ, వీఆర్వోలు ఉన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తహసీల్దార్, ఆర్ఐలు పర్యటించారు.

తుపాను బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

వీరవాసరం: సుడిగాలి వల్ల నష్టం ఏర్పడిన గృహాలకు, కుటుంబాలకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలంలో నేలకొరిగిన పంట పొలాలను, సుడిగాలితో నష్టపోయిన గృహాలను బుధవారం ఆయన పరిశీలించారు. ముందుగా వీరవాసరం, తోలేరు, పడమటిపాలెం, కొండేబట్లచెరువులో ఆయన పర్యటించారు. ఒక్కసారిగా సుడిగాలి రావడంతో కొన్ని గృహాలు, వ్యాపార సముదాయాలు దెబ్బతిన్నాయని, వారిని ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి గృహాన్ని ఆయన స్వయంగా పరిశీలించి, బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, భోగిరెడ్డి శ్రీనివాస్, మండపాక రాంబాబు, మేకా శ్రీనివాస్, కడలి శ్రీరాములు, నూకల కనకారావు, పోలిశెట్టి సత్యనారాయణ, ఇంటి రాఘవేంద్ర, తంగెళ్ల బాబు, చికిలే మంగతాయారు, గెడ్డం భాస్కరరావు, బిన్సి బాబు, పాలమూరి బులిరాజు, కె.శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, మతల కాశి, బోను జ్యోష్ణదేవి, కొలుపూరి గౌరి పాల్గొన్నారు.

తేరుకుంటున్న తీర ప్రాంత గ్రామాలు

భీమవరం అర్బన్: మిచాంగ్ తుపాను వల్ల కురిసిన భారీ వర్షాలకు తీర ప్రాంత గ్రామాలైన నాగిడిపాలెం, లోసరి, దొంగపిండి, కొత్తపూసలమర్రు, గూట్లపాడు శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. బుధవారం వాతావరణం తెరిపివ్వడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షపు నీరు మైనర్ డ్రెయిన్లు మీదుగా ఉప్పుటేరులోకి ప్రవహిస్తోంది. గొల్లవానితిప్పలో కొత్త కాలనీలోకి వరద నీరు రావడంతో కొంతమంది కాలనీ వాసులను పునరావాస కేంద్రంలోకి తరలించారు. ఎర్రకాలువ నుంచి వరదనీరు ఎక్కువగా రావడంతో ఆక్వా రైతులు తమ చెరువుల్లోని చేపలు, రొయ్యలు బయటకు వెళ్లకుండా వలలు కట్టి రాత్రి, పగలు పహారా కాస్తున్నారు.



వీరవాసరం: సుడిగాలి బీభత్సానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ఉండి: ఎన్నార్పీ అగ్రహారంలో డ్రెయిన్ నీటి ప్రవాహానికి ఆటంకాల తొలగింపు, ముంపుకు గురైన వరిచేలను పరిశీలిస్తున్న ఆర్డీఓ



కాళ్ల : నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదలశాఖ అధికారులు

తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం

ఆకివీడు: పునరావాస కేంద్రంలో ఉన్న తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద బాధితులకు వైస్‌చైర్మన్ పుప్పాల పండు, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్ ఆర్థిక సాయంతో బుధవారం హైమావతి దుప్పట్లు పంపిణీ చేశారు. ముంపు నీరు బయటకు పోయే వరకు బాధితులకు అండగా ఉంటామని పండు, రమేష్‌లు భరోసా ఇచ్చారు. అమృతరావు కాలనీ శ్మశానవాటిక ప్రాంతం వాసులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాళ్లకోడులోని 74 ఎకరాల్లో ఇళ్ల పట్టాలు అందజేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం భాస్కర విజయలక్ష్మి, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ వంగా జ్యోత్స్న, ఎండీ ఆలీ, వార్డు కన్వీనర్ అందే రాజబాబు, వార్డు ఇన్‌చార్జి తిప్పా దుర్గాభవాని పాల్గొన్నారు.



ఆకివీడు : ఐసీడీఎస్ కార్యాయం వద్ద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ జామి హైమావతి, పార్టీ నాయకులు

యానాదుల కాలనీలో బియ్యం పంపిణీ

ఉండి: తుపాను కారణంగా పనుల్లేక ఇబ్బందులు పడుతున్న చెరుకువాడ శివారు యానాదుల కాలనీలోని సుమారు 40 కుటుంబాలకు వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, చెరుకువాడ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు (శివయ్య) తన సొంత ఖర్చుతో ఐదు కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. మరింత సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆయన తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పిలుపుతో నాయకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిగురుపాటి కృష్టాఫర్, ఏఎంసీ డైరెక్టర్ బొడ్డు నాగన్న, వార్డు సభ్యుడు బిల్‌మోరియా, సచివాలయ కన్వీనర్ వీరారెడ్డి, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.



ఉండి : చెరుకువాడ యానాదుల కాలనీలో బియ్యం పంచుతున్న సర్పంచ్ సాంబశివరావు



పాలకోడేరు : కుముదవల్లిలో వరిని పరిశీలిస్తున్న ఎంపీపీ చంటిరాజు, సర్పంచ్ వంశీకృష్ణంరాజు, అధికారులు



ఉండి: వాండ్రంలో ఎస్సీ ఏరియా వాసులతో మాట్లాడుతున్న ఆంజనేయరాజు



ఆకివీడు : మాదివాడ ఆయికట్టులో పొలాల్ని పరిశీలిస్తున్న నంద్యాల సీతారామయ్య, అధికారులు



భీమవరం అర్బన్ : గొల్లవానితిప్పలో పునరావాస కేంద్రంలో భోజనం చేస్తున్న బాధితులు

అంబేడ్కర్ అందరివాడు

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భారతదేశంలో ప్రతి ఒక్కరికీ చదువుకునే హక్కు, ఓటు హక్కు కల్పించిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కే దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి శ్రీనివాస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు (బాబు), జెడ్పీడీసీ కాండ్రేగుల నర్సింహరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, గాదిరాజు తాతరాజు, గంటా సుందరకుమార్, రేవూరి గోగురాజు, మానుకొండ ప్రదీప్, పేరిచర్ల సత్యనారాయణరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, ఎస్‌కే బాషా, కోడే యుగంధర్, పాలపర్తి జోనా, పెన్నాడు శ్రీను, బలే ఏసుబాబు, ఇంటి సత్యనారాయణ, గుంటి ప్రభు పాల్గొన్నారు.

డీఎన్నార్‌లో కళాశాలలో..

భీమవరం: అంబేడ్కర్ యావత్ భారతదేశం గర్వించ దగ్గ నాయకుడని, ఎన్ని తరాలైనా గుర్తుంచుకోదగిన విశిష్ట వ్యక్తిత్వం గలవాడని ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పౌరులంతా సమసమాజ స్థాపనకు కృషి చేయాలని భీమవరం డీఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు అన్నారు. బుధవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా కళాశాల ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి, పి రామకృష్ణంరాజు, ఎ కృష్ణమోహన్, పి సంజీవ రావు, బీవీ నర్సింహరాజు, ఎంవీఎస్ భాస్కర రాజు, జి. మోజెస్, కె గౌతంకుమార్, ఎ వీరయ్య, కె ఉషారాణి పాల్గొన్నారు.

బహుజన జేఏసీ ఆధ్వర్యంలో.....

పట్టణంలోని బహుజన జేఏసీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జేఏసీ ఫౌండర్ తాళ్లూరి మధు, కోనా జోసఫ్, కాటం స్టాన్లీరాజు, బిరుదుగడ్డ రమేష్‌బాబు, బాలం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

ఉండి: భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం ఎన్నార్పీ అగ్రహారం ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి జనరల్ బాడీ కమిటీ ఆధ్వర్యంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ సూరవపు కనకదుర్గ వెంకటాచార్యులు, బీసీ సంఘ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సూరవరపు వెంకటాచార్యులు, గలావిల్లి ధనుంజయ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జేవీటీ నాయుడు, కాటి నాగేశ్వరరావు, జనరల్ బాడీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, చుక్కా అనీల్ కుమార్, కొక్కిరిగడ్డ క్రాంతి, కోనాల రాజేష్, రావూరి గ్రేస్ తదితరులు అంబేడ్కర్ జీవిత విశేషాలను, రాజ్యాంగ నిర్మాణంలో అంబేడ్కర్ పాత్రను వివరించారు.

అంబేడ్కర్ ఆలోచనా విధానమే చరణ్యం

పాలకోడేరు: బీఆర్ భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానమే దేశానికి శరణ్యమని నాయకులు పేర్కొన్నారు. అంబేడ్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాలను మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గొరగణమూడిలో శ్రీ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ కమిటీ సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ మాట్లాడారు. కరెన్సీ నోట్లు పై అంబేడ్కర్ బొమ్మ ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మోగల్లులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బలే చిట్టిబాబు, కుచినపల్లి సతీష్, ఏలూరి విజయ్, దుండి సంజీవ్, మేడే రాజేష్ తదితరులు పాల్గొన్నారు. గరగపర్రు సచివాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కటికల యోహాను, యేసు కర్తాక, డొల్ల యోనా దాసరి ఇస్సాకు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

భీమవరం (ప్రకాశంచౌక్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 67వ వర్ధంతిని కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖఖాధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాఖ అధికారిణి కె.శోభారాణి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

వీరవాసరం: వీరవాసరం, రాయకుదురు, నవుడూరు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ 67వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మానుకొండ ప్రదీప్‌కుమార్, తాడి రాజశేఖర్, గెడ్డం భారతి,



భీమవరంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలు చల్లి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్



ఉండి : ఎన్నార్పీ అగ్రహారంలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



మోగల్లులో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

యనమదుర్రు డ్రెయిన్ పరిశీలన

భీమవరం (ప్రకాశంచౌక్): యనమదుర్రు డ్రెయిన్‌ను భీమవరంలో ఆర్డీఓ, భీమవరం మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీనివాసుల రాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రకాలువ నుంచి ఉధృతంగా నీరు డ్రెయిన్‌లోకి రావడంతో ఉధృతంగా ప్రవహిస్తోందని భీమవరం పట్టణంలో మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలకు నీరు చేరితే పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలని, నీరు తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇరిగేషన్, మున్సిపల్ రెవెన్యూ అధికారులు సమన్వయంగా పనిచేసి లోతట్టు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు

భీమవరం అర్బన్: చేలల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ వై. రవికుమార్ రైతులకు సూచించారు. భీమవరం మండలంలోని తాడేరు, తుండుర్రు, బేతపూడిలో బుధవారం తహసీల్దార్ వై. రవికుమార్ నేతృత్వంలో అధికారుల బృందం పర్యటించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. వర్షం నీరు కిందికి దిగేలా ఉపాధి హామీ కూలీలతో నాళీ తీయించారు.డ్రెయిన్లలో పూడికను తొలగించారు. తహశీల్దార్ వై. రవికుమార్ మాట్లాడుతూ చేలల్లో వర్షపు నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు ఉపాధి హామీ కూలీలతో సహాయ చర్యలు ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఈ బృందంలో మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ ఏఈ వినయ్, డ్రెయిన్ శాఖ దుర్గారావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, సర్పంచ్ ఆరేటి సత్య వెంకట వీరాస్వామినాయుడు (పెద్దబ్బు), రైతులు తదితరులు ఉన్నారు. యనమదుర్రులో తుపాను వల్ల దెబ్బతిన్న చేలను బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ పరిశీలించారు. నాయకులు కాగిత సురేంద్ర, రాట్నాల సత్యనారాయణ, కృష్ణంరాజు ఉన్నారు.

టోర్నడో ప్రభావంతో భారీ నష్టం

వీరవాసరం: మిచాంగ్ తుపాను ప్రభావంతోపాటు సుడిగాలి (టోర్నడో) తీవ్రతతో కోట్లాది రూపాయలు నష్టం వాటిలిందని మండల ప్రజలు వాపోతున్నారు. సుడిగాలి తీవ్రంగా వేయడంతో వడ్డిగూడెం, వీరవాసరం, తోకలపూడి, తోలేరులో సుమారు 40 పైగా విద్యుత్ స్తంభాలు, మూడు ట్రాన్స్‌ఫార్మర్లు నేలకూలాయని అధికారులు పేర్కొన్నారు. వీరవాసరంలోని రెస్టారెంట్‌కు ఉన్న రేకుల షెడ్డు, సామాన్లు సుడిగాలికి కొట్టుకుపోయాయి. గొంతేరు డ్రైవ్ సమీపంలో ఉన్న 6 షెడ్లు, వీరవాసరం పంచాయతీ వారు వేసిన రేకులు గోడ, వీరవాసంలోని విజయ నాగజ్యోతి రైస్ మిల్, దాని పక్కనే ఉన్న సీతారామాంజనేయ రైస్ మిల్‌కు చెందిన షెడ్లు, బ్రోయర్లు గాలికి కొట్టుకుపోయాయి. తోకలపూడి, తోలేరు, పడమటిపాలెం, కొండేబట్లచెరువు తదితర గ్రామాల్లో సుమారు పదికి పైగా ఇళ్లకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండల వ్యాప్తంగా సుమారు 200 పైగా కొబ్బరి చెట్లు, వరిచేలతో బాటు అరటి తోటలు ,కూరగాయ తోటలకు సైతం తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లిండి. విద్యుత్ సిబ్బంది ఆగమేఘాలపై విద్యుత్ స్తంభాలను, తీగలను బాగు చేస్తూ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.